RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి106 పేజీలు 04 మంగళవారం30 సెప్టెంబర్2025




# ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉంటే పోటీకి అనర్హులే




మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీ అనర్హులు అన్న నిబంధనలు ఉంది. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నిబంధనలు అమల్లోకి తెచ్చింది. 1995 తర్వాత అమలులోకి వచ్చిన ఈ నిబంధనను తొలగిస్తామని గతంలో ప్రచారం జరిగింది. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల విడుదల చేసినప్పటికీ, పోటీ చేసే అభ్యర్థులకు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు పోటీకి అనర్హులు అనే నిబంధనలో ఎలాంటి మార్పు చేయలేదు. దాంతోపాత నిబంధనల ప్రకారమే ఎన్నికలు జరుగనున్నాయి. 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన గత ప్రభుత్వం ఈ నిబంధనలో ఎలాంటి మార్పులు చేయకుండా పాత పద్ధతినే అమలు చేసింది

# 20 ఏళ్లు పార్టీ కోసం కష్టపడ్డా



మన సాక్షి గొంతుక డెస్క్ తన వెనక ఏ జాతీయ పార్టీ లేదని కవిత స్పష్టం చేశారు. “అలాంటిది ఏదైనా ఉన్నా తాను దాచుకునే వ్యక్తిని కాను” అని తేల్చి చెప్పారు. తాను 20 ఏళ్ల పాటు బీఆర్ఎస్ కోసం కష్టపడ్డానని తెలిపారు. పార్టీలో చీలికలు రావొద్దనే ఉద్దేశంతో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా, పార్టీ బాగుండాలనే తపనతో తాను ఎంతో తగ్గి ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు.




# దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా అరెస్ట్




మన సాక్షి గొంతుక డెస్క్ అతి పెద్ద పైరసీ రాకెట్ ను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు పట్టుకున్నారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వాళ్ల దగ్గర నుంచి హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు, ఇంటర్నెట్ కనెక్టివిటీలు స్వాధీనం చేసుకున్నారు. దీని వల్ల సినిమా ఇండస్ట్రీకీ ఇప్పటి వరకూ 22 వేల 400 కోట్లు నష్టం వచ్చినట్లు గుర్తించారు.

# పంచాయతీకార్యదర్శులకు శుభవార్త



మన సాక్షి గొంతుక డెస్క్ గత కొన్నిరోజులుగా పెండింగ్ బిల్లుల విడుదల కోసం పంచాయతీరాజ్ కార్యదర్శులు ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు బిల్లులకు సంబంధించి రూ. 104 కోట్లు విడుదల చేసింది. దీంతో పంచాయతీ కార్యదర్శుల బిల్లులకు మోక్షం కలిగినట్లు అయ్యింది.

# ఎంపీ వంశీ గడ్డం కృషితో రామగిరి ఖిల్లాకు రోప్‌వే ఆమోదం



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// రామగిరి, తెలంగాణ: రామగిరి ఖిల్లా పర్యాటకాభివృద్ధి కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న రోప్‌వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు సాధనలో పలు స్థాయిల్లో నిరంతర కృషి చేసి, ప్రతిపాదనలు సమర్పించిన పెద్దపల్లి ఎంపీ శ్రీ వంశీ గడ్డం ప్రధాన పాత్ర పోషించారు.?2.46 కోట్లు వ్యయంతో 2.1 కిలోమీటర్ల పొడవైన రోప్‌వే నిర్మాణం చేపడతారు. దీని ద్వారా కోట పాదాల నుండి కొండపై భాగానికి భక్తులు, పర్యాటకులు సులభంగా, సురక్షితంగా చేరుకోగలరు. అదనంగా, రామగిరి పరిసరాల్లో పర్యాటక అభివృద్ధికి మరో ?2.5 కోట్లు కేటాయించబడ్డాయి.ఈ సందర్భంగా ఎంపీ వంశీ గడ్డం మాట్లాడుతూ:"ఇది చాలా కాలంగా సాగుతున్న పోరాటం. రామగిరి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తూ మౌలిక సదుపాయాల అవసరాన్ని పదేపదే ప్రతిపాదించాను. ఇప్పుడు ఆ కృషి ఫలించింది. రోప్‌వే వల్ల భక్తులు, పర్యాటకులకు సౌలభ్యం కలుగుతుంది. అదనంగా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు, చిన్న వ్యాపారాలకు ఆదాయం వస్తుంది. రామగిరి అభివృద్ధి దిశగా ఇది ఒక కొత్త అధ్యాయం." అని అన్నారు.ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రామగిరి ఖిల్లా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటమే కాకుండా, ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందనుంది.

# పాలకులు మతాలను ప్రోత్సహిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారు



మన //సాక్షి// గొంతుక //గోదావరిఖని// రామగుండం నియోజకవర్గం.కుల మత రహిత సమాజం కోసం ఐక్యంగా పోరాడుదాం గోదావరిఖని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కుల నిర్మూలన వ్యతిరేక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ 153 అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినదని అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయి అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వంకొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలే, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి. పూలే, పెరియర్ రామస్వామి, చిట్యాల ఐలమ్మ లను స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మన భారత దేశంలో వర్ణవ్యవస్థలో కానీ, దాని వారసురాలుగా ఉన్న కుల వ్యవస్థలో కానీ, పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి, కొత్త దోపిడీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిసూద్ర (దళిత) కులాలుగానే చూడబడుతున్నాయని ప్రపంచంలో మిగతా దేశాల్లో బానిస వ్యవస్థఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితుల్లో కూడా స్వాతంత్రులుగా యజమానులుగా కానీ వీలు లేదని శాశ్వత నిషేధాలు లేవని. మనదేశంలో బానిస వ్యవస్థకు మారు రూపమే వర్ణవ్యవస్థ అని అన్నారు. కుల రాకాసిని కూకటివేళ్లతో నిర్మూలించగలిగినప్పుడే కుల వ్యవస్థ పోతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సిద్ధం కావాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమున్నచోట పోటీ చేసేందుకు పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు గాను స్థానిక సంస్థల ఎన్నికలను ఉ పయోగించుకోవాలని పోటీకి సిద్ధంగా ఉ ండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతర్గాము మండలంలో మెజార్టీ స్థానాలలో పోటీ చేసి గెలుపు దిశగా ఉండే విధంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ఐక్యంగా కృషి చేయాలని, ప్రశ్నించే గొంతులను, పోరాడే శక్తులను ఎన్నికల్లో గెలిపించాలని జుపాక శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్,గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాములు, కలువల రాయమల్లు, చిలుక రాజు, అరుణోదయ ఓదెలు, నాని, రాజయ్య, సారంగ మాణి తదితరులు



# శంకర్‌పల్లి విఠలేశ్వర ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు


మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల విఠలేశ్వర ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో యెనిమిది రోజులుగా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు సోమవారం నుండి భవాని దీక్షలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై, ప్రతి రోజు విఠలేశ్వర ఆలయంలో భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెరీమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈసారి తాము 25వ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, పట్టణంలోని ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. దుర్గామాత దీక్షలో ఉన్న భక్తులందరికీ ప్రతి రోజు రాత్రి అల్పాహారం ఏర్పాటు చేశారు. విజయదశమి రోజున వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రావణ సంహారం ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోని దాదాపు పదివేల మంది ఈ రావణ సంహార కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జై భవాని యూత్ సభ్యులు దండు సంతోష్, ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, సంతోష్ కుమార్, కిరణ్, రఘువీర్, త్రిశూల్, నరేష్ కుమార్, నందకిషోర్, మిరియాల సంతోష్, కిరణ్, గౌతమ్, శ్యాం కుమార్, దిలీప్, ప్రశాంత్, సోను, సంతోష్, దేవేందర్, బన్నీ, మిట్టు, రాజేశ్వర్ గౌడ్, కిషోర్, వినోద్, సంగమేష్, శ్రీధర్, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎఐటియుసి పై అసత్యపు ఆరోపణలు మానుకో-



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని సింగరేణి ఏరియా.గని ప్రమాదంలో మరణించిన కార్మికులపిల్లలకు సూటబుల్ జాబు ఒప్పందం చేసుకున్నది ఏఐటియుసి -బహిరంగ విచారణ కు రాకుండా తోక ముడిచిన రియాజ్ అహ్మద్- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మద్దీ ఎల్లాగౌడ్ లుసింగరేణి లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంపై అవగాహన లేకుండా, బాధ్యతారాహిత్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు పేలిన హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ను బహిరంగ చర్చకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ కు రావాలని చెప్పినప్పటికీ రాకుండా తోక ముడిచాడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, మద్ది ఎల్లాగౌడ్ లు మండి పడ్డారు. ఆదివారం ఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో 2009 నవంబర్ 20 న మరియు 2025 సెప్టెంబర్ 25 న జరిగిన ఒప్పంద పత్రాలను వారు తీసుకొని హాజరై మాట్లాడుతూ.. గని ప్రమాదంలో మరణించిన కార్మికుల వారసులకు సూటబుల్ జాబు విషయంలో గతంలో ఉన్న అర్హతలకు అదనంగా డిగ్రీ, పీజీ చేసిన వారికి కూడా వర్తింపజేయాలని 2025 సెప్టెంబర్ 25న డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో ఎఐటియుసి ఒప్పందం చేసుకుంటే, దాన్ని వక్రీకరిస్తూ హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ ఎఐటియుసి పై బురద జల్లే విధంగా కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియాలో చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కార్మిక సంక్షేమం కోసం, వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడేది కేవలం ఎఐటియుసి మాత్రమేనని కార్మిక వర్గం గ్రహించాలని వారు పేర్కొన్నారు. హెచ్ ఎం ఎస్ నాడు పని చేసిన నీ తోటి సహచరులైన మేరుగు రాజయ్య, నారాయణ రెడ్డి, యాదగిరి సత్తయ్య, దశరథం గౌడ్, వీరాస్వామి తదితరులు నీ నియంతృత్వ పోకడలు భరించలేక నేడు ఎక్కడ ఉన్నారో రియాజ్ ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు పేర్కొన్నారు, నీ యూనియన్ లో పని చేసిన నాయకులను ట్రాన్స్ఫర్లు చేస్తే, చార్జిషీట్ లు ఇస్తే కాపాడుకోలేని నువ్వు, వంద ఏండ్ల చరిత్ర కలిగిన ఏఐటియుని ని విమర్శించడమంటే ఆకాశం పై ఉమ్మివేసినట్లేనని వారు ఎద్దేవా చేశారు. అంతే కాకుండా మీ స్వంత యూనియన్ కార్యాలయాన్ని కూల్చివేస్తే అడ్డుకోలేని నువ్వు ఏఐటియుసి పై విమర్శలు తగదని వారన్నారు. నాడు నాయిని నర్సింహారెడ్డిని ముంచినట్టు నేడుకవిత ను కూడా ముంచినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని వారు అన్నారు. ఎక్కడో ఉంది సోషల్ మీడియాలో పోజులకె పరిమితమయ్యారు తప్ప కార్మికుల హక్కుల కోసం పోరాడిన దాఖలాలు ఏనాడూ లేవని వారు పేర్కొన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే తగిన బుద్ధి చెప్తారని, ఇప్పటికైనా రియాజ్ అహ్మద్ సోషల్ మీడియా లో ఫోజులు మాని, అగ్రిమెంట్లపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్తులో తమ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కార్మిక వర్గ సమక్షంలో ప్రత్యక్ష, ప్రతి చర్యలకు పాల్పడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఆర్జీ వన్, టూ, త్రీ బ్రాంచి కార్యదర్శులు ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నాయకులు మాదన మహేష్,రంగు శ్రీను, బోగ సతీష్ బాబు, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, నాయిని శంకర్, బలుసు రవి, గుర్రం ప్రభుదాస్, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, గొడిశల సరేశ్, వై.లెనిన్, కండె కీర్తి శేఖర్, పాన్నం రంజిత్, మోటపలుకుల మహేందర్, వెంకటస్వామి, పూరెల్ల శ్రీనివాస్, అగ్గు శ్రీనివాస్, వి.గట్టయ్య, పొనగంటి రాజయ్య, వెంకటేష్, సాదరి రమేశ్, కుమారస్వామి, అనిల్, దాముక శ్రీనివాస్, వీరస్వామి, బండారి మల్లేష్, పోషం, దుగ్యాల తిరుపతి రావు, బండారి క్రాంతి, అమరగొండ పోషం, కె.సంపత్, కె. మల్లేశ్, నక్క రమేశ్, గందం శ్రీనివాస్, నరేశ్, శ్రీనివాస రెడ్డి, లక్ష్మయ్య, ధర్మయ్య ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూనివర్సిటీ అడ్మిషన్ లకు అక్టోబర్ 10 వరకు గడువు పొడగింపు



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని // గోదావరిఖని డిగ్రీ కాలేజీ కోఆర్డినేటర్ డాక్టర్. సుబ్బారావుతెలంగాణ రాష్ట్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సరంలో బి.ఎ. బీకాం. బీ ఎసి, కోర్సులలో 2025-26 విద్యా సంవత్సరం కు గాను అడ్మిషన్ లకు అక్టోబర్ 10 వరకు గడువు పెంచడం జరిగిందని ప్రభుత్వ డిగ్రీ అండ్ పి.జి కళాశాల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థ లలో ఉద్యోగం చేస్తున్నటు వంటి వారు కూడా అర్హులేనని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రెగ్యులర్ ఇంటర్మీడియట్,ఓపెన్ ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, ఒకేషనల్ కోర్సులు,1002 కోర్సులలో ఉత్తర్ణులైన అర్హులని ఆయన తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరాలనుకున్న విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 7382929655 లో సంప్రదించాలని ఆయన కోరారు.



# ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కి అభినందనలు తెలిపినడిప్యూటీసీఎం

మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు.మధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ప్రధాన పత్రికలు ప్రధాన ఛానల్ తో ఏర్పాటైన ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మధిర డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రధాన ప్రెస్ క్లబ్ లో ఏ ఏ ఛానళ్లు ఏ ఏ పత్రికలు ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ కమిటీని అడిగారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని ఆయన అభినందించారు. అనంతరం ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ గౌరవ అధ్యక్షులు మక్కెన నాగేశ్వరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు మురళి కోశాధికారి పళ్ళపోతు ప్రసాద్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి,కొంగర మురళి దనిశెట్టి శెట్టి శ్రీనివాసరావు మిరియాల శ్రీనివాసరావు రావిరాల శశి కుమార్ ఉపాధ్యక్షులు శ్రీకార సీతారాం రావూరి కృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి లు వేములకొండ రాము,దుబాసి రాజేష్,ఎల్ రాజు,కంచి పోగు గణేష్ ప్రచార కార్యదర్శిలు పబ్బతి జగదీష్,పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు,వేముల నవీన్,చల్లా శ్రీనివాసరెడ్డి, కటికల శ్యాము, తలారి రమేష్ కే కిషోర్ బాబు కార్యవర్గ సభ్యులు కందుకూరు నరేష్ కోనా నరసింహారావు గద్దల కళ్యాణ్ కోట రాకేష్ కోట వెంకటే ఇరుగు పుల్లారావు మంద అశోక్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం బీసీ హక్కుల సమితి సాధించిన విజయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 29 హైదరాబాద్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించడం వెనక బీసీల హక్కుల సాధన సమితి చేసిన అసమాన పోరాట చరిత్ర ఉన్నదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రకటించారు.సోమవారం నాడు ఆయన సూర్యాపేట లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.గత దశాబ్ద కాలంగా బీసీలు ఎదుర్కొన్న అనేక సమస్యలైన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తో పాటు బీసీ విద్యార్థుల పైన ఉద్యోగుల పైన ఉన్న క్రిమిలేరు ఎత్తివేయాలని బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రంలో రెండు లక్షల కోట్ల బడ్జెట్ తో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు వివిధ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆర్డీవో కార్యాలయాల ముందు ధర్నాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించిన చరిత్ర బీసీ హక్కుల సాధన సమితి అని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా బీసీ హక్కుల సాధన సమితి నిరంతరం బీసీ సమస్యల పైన అలాగే సోదర సంఘాలైన ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదరులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పైన భుజం భుజం కలిసి పనిచేసి వారికి అండగా ఉంటామని రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఐక్య వేదికలు నిర్మిస్తామని ఆయన అన్నారు దేశంలో రాష్ట్రంలో అస్తిత్వ ఉద్యమాలు ప్రభంజనములా నడుస్తున్న ఈ సందర్భంలో ప్రతి బీసీ బిడ్డ రాజకీయాల్లోకి రావాలని ప్రతి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదర సోదరీమణులు రాజకీయాల్లో చైతన్యంగా పాల్గొని రాజ్యాంగ ఫలాలు అనుభవించేందుకు ముందుకు రావాలని, గత 79 సంవత్సరాలుగా ఎంతో నష్టపోయామని ఇక నష్టపోతానికి వీల్లేదని భావితరాలకు మన త్యాగాలతో పునాదులు వేద్దామని ఆయన పిలుపునిచ్చారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లంల యాదగిరి బూర వెంకటేశ్వర్లు ఉన్నారు.

# పేదలకు జరిగే మేలును ప్రతిపక్షాలు అడ్డుకోవద్దు

ప్రతిరోజు మధిర నియోజకవర్గం పనులు రివ్యూ చేసే పడుకుంటాను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క... మన సాక్షి గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్లు మండలం నారాయణపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్కసారి కూడా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, గత ప్రభుత్వ పెద్దలు గ్రూప్ వన్ నియామకాలపై తప్పుగా మాట్లాడి కోర్టు దాకా తీసుకువెళ్లారని అన్నారు. పారిశుద్ధ కార్మికులు పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉంది అన్నారు. చేసిన పనులు చెప్పుకునే సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు పనులు చేసుకుంటూ ముందుకు పోవడమే తెలుసు కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే ప్రచారాలతోనే బతికేస్తాయి అన్నారు. ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తుంటే ఒంటరి చిన్న గది ఎవరికి సరిపోతుంది, అల్లుడు వస్తే ఎట్లా మేం అధికారంలోకి వస్తేడబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దమనిషి చెప్పడంతో ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు శాసనసభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి అడిగితే కట్టకుండానే, పంచకుండానే 90 శాతం ఇల్లు పంపిణీ చేశావని ప్రకటనలు చేశారు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశామని చెప్పుకున్నారని వివరించారు. ప్రజల దీవెనతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం వాళ్లలాగా లేదు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోపే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, గ్రూప్ వన్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి నియామకం చేపట్టామని తెలిపారు. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నేర్పిస్తాం అంటే నోరు వెళ్ళబెట్టారు. సంవత్సరాల కాలంలోనే సర్వే చేసి నిజమైన పేదలకు ఇల్లు నిర్మిస్తున్నాం. మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 22, 500 కోట్లు ఖర్చు చేస్తున్నవని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండరాదు అనేది మా ప్రభుత్వ ఆలోచన అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుంటే అభినందించాల్సింది పోయి సక్రమంగా జరగడం లేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబం బాధ్యత మాదే అని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలకు జరిగే మేలును రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిందేనని కానీ జరిగే పనిని జరగడం లేదు అన్నట్లు ప్రచారం చేసి గందరగోళం సృష్టించవద్దు అన్నారు. 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి లేదంటే పాదయాత్ర చేస్తామని మధుర పట్టణంలో ఓ పెద్దాయన ప్రకటించారు. ప్రకటన చేసే ముందు వారికి కనీసం తెలియాలిగా 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి సంకలు గుద్దుకుంటే కాదు నిధులు కేటాయించాలి టెండర్లు పిలవాలి స్టాఫ్ ను రిక్రూట్మెంట్ చేయాలి అప్పుడే రోగులకు మేలు జరుగుతుంది పనులు పూర్తి చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించడం సరే ఇది కాదు అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతిరోజు రాష్ట్రంలో నేను ఎన్ని పనులు చేస్తానో మధుర నియోజకవర్గం లో దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పనుల పూర్తికి అదే రీతిలో కష్టపడతానని అన్నారు. మధుర నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి సమీక్షించి ఆ తర్వాతే నిద్రపోతాను. మధుర నియోజకవర్గంలో చేపట్టిన పనులు ఎక్కడిదాకా వచ్చాయి ఎక్కడ నిలిచిపోయాయి కారణాలు ఏంటో తెలుసుకొని పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాను, వారితో ప్రతిరోజు సమీక్షిస్తుంటాను అని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా మధురి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఉప ముఖ్యమంత్రి కాగానే మధురలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభివృద్ధి చేసుకుందాం ఎన్నికల అప్పుడు ఎవరి సిద్ధాంతాలు వాళ్ళు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడుగుదామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతాయి ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అందుకే ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రాన్ని తీసుకురాగలిగింది అన్నారు. ఇతర పార్టీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి కానీ మధిర ఎమ్మెల్యే ఏది చెప్తాడో అదే చేస్తారు అని నారాయణపురం ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మధుర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, గ్రంథాలయ ఉద్యమం వంటి వాటికోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర మధుర కి ఉంది ఈ నియోజకవర్గం ఆశామాషి నియోజకవర్గం కాదు అన్నారు. అనేకమంది నవ యువకులు ప్రాణత్యాగం చేయడంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల డిమాండ్ ను అర్థం చేసుకొని అవసరమైన బలం లేకున్నా శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రజా ప్రభుత్వం ప్రణాళిక అబద్ధంగా పనులు చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు జమ చేసాం. రాష్ట్రంలో 1.95 కోట్ల కుటుంబాలు ఉంటే 96 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరగడం లేదు అన్నారు.గతంలో రేషన్ షాపుకు బియ్యం రాగానే వాటిని బహిరంగ మార్కెట్లో అమ్ముకునే వారు అని గుర్తు చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కోసం 13500 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నాం సన్నధాన్యం సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. నారాయణపురం గ్రామంలో 455 విద్యుత్ మీటర్లు ఉండగా 365 మంది 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ను వినియోగించుకుంటున్నారని తెలిపారు.మీ అందరి పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు ప్రతి సంవత్సరం కేవలం నారాయణపురం గ్రామస్తుల పక్షాన 33.60 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. గోదావరి కృష్ణ నదిపై పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.నీళ్లు పారితేనే గ్రామాలు పచ్చగా ఉంటాయి రైతులు కూలీలు బాగుంటారు గ్రామం బాగుంటేనే విద్య వైద్యం అన్ని రంగాలు బాగుంటాయని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు.లక్ష కోట్లతో కట్టిన కాలేశ్వరం కళ్ళముందే కూలిపోయింది అన్నారు.గత ప్రభుత్వ పెద్దలు వనరులు కొల్లగొట్టి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తే తమ ప్రభుత్వం ఆర్థిక పాలన సంక్షేమ వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు.రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా సిద్ధం చేయాలని ఆలోచనతో ఉరుకులు పరుగులతో యావత్ క్యాబినెట్ పనిచేస్తుంది అన్నారు. మధుర నియోజకవర్గంలో ప్రతి నాయకుడు ఒక ఎమ్మెల్యేగా భావించి ఏ పనులు కావాలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారం లేకపోయినా అధికారులు వేధించిన ఏదో ఒక రోజు అధికారం వస్తుంది అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని భావించి తనతో పాటు నడిచిన అందరూ తనకు గుర్తు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ముందు తాను మొదటి నియోజకవర్గం అంతా పాదయాత్ర చేశాను ఈ నియోజకవర్గంలో ప్రతి అంగుళం తనకు తెలుసు అన్నారు. ఈ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తారు, ఎవరి పనితీరు ఏంటి, ఈ గ్రామంలో గుడి బడి ఎత్తిపోతల కరెంటు ప్రతి సమస్యను తాను రాసుకొని వాటిని తూచా తప్పకుండా పరిష్కరించేందుకు ప్రతిరోజు ప్రయత్నం చేస్తుంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.





## శ్రీ దుర్గా దేవిమండపాన్నిసందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// ఎన్ టి పి సి శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో ఎన్ టి పి సి.లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే దుర్గామాత ఆశీర్వాదాలు అందుకుని, ప్రాంత ప్రజలకు సుఖసమృద్ధులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంలో దుర్గామాత పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజానికి ఐక్యతను, ధార్మిక విలువలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఈ పండుగల్లో పాల్గొని శుభకాంక్షలు అందుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ యువ వాహిని నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## అటవీ శాఖ ఆధ్వర్యంలో వన సర్కాశన్ సమితి సభ్యుల జీవనోపాధి అభివృద్ధికి యూనిట్ లు పంపిణి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ ఖమ్మం అటవీ శాఖ పరిధిలోని మధిర రేంజ్లోని గుంటుపల్లి గోపారం గ్రామ వన సర్కాశన్ సమితి సభ్యుల జీవనోపాధి మరియు సామాజిక–ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ఈ ప్రక్రియలో వివిధ జీవనోపాధి యూనిట్లు మరియు పరికరాలు పంపిణీ చేయబడ్డాయి.ముఖ్య వివరాలు...లబ్ధిదారుల సంఖ్య:234 మంది సభ్యులుమొత్తం యూనిట్లు: 155వితరణ చేయబడిన యంత్రాలు మరియు పరికరాలు.పవర్ టిల్లర్లు 115 యూనిట్లు రోటవేటర్లు –10యూనిట్లు ట్రాక్టర్ కల్టివేటర్లు –11యూనిట్లు ఇతర జీవనోపాధి పరికరాలు – టెంట్ హౌస్ ఫోటో స్టూడియో ఇనుప కేంద్రీకరణ యూనిట్లు పేపర్ ప్లేట్ల యంత్రం టైలరింగ్ యంత్రాలు, మినీ ఆయిల్ యంత్రం మొదలైనవి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ అటవీ సంరక్షణ కమిటీలు అటవీ సంరక్షణలో మాత్రమే కాకుండా గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలను అందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి.ఈ పథకాలు సభ్య కుటుంబాల ఆర్థిక సాధికారతకు వీలు కల్పిస్తాయి. ప్రకృతి పరిరక్షణతో పాటు సమాజం యొక్క సమగ్ర అభివృద్ధికి అటవీ సంరక్షణ కమిటీలు దోహదపడుతున్నాయి.జిల్లా అటవీ అధికారి,ఖమ్మం(డి యఫ్ఓ)అటవీ సంరక్షణ కమిటీల అభివృద్ధికి అటవీ శాఖ క్రమపద్ధతిలో పనిచేస్తోంది.ప్రతి సభ్యుడి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మా సిబ్బంది వివరణాత్మక ప్రణాళికలను రూపొందించారు.గ్రామీణ యువత మరియు మహిళలకు జీవనోపాధి యూనిట్లను అందిస్తున్నారు.ఈ పథకాలు గ్రామీణ యువత మరియు మహిళలకు స్వావలంబనను అందిస్తాయి మరియు అటవీ సంరక్షణలో మరింత భాగస్వామ్యాన్ని తెస్తాయి అని ఆయన అన్నారు.ముఖ్య లక్షణాలుఅటవీ ఆధారిత కుటుంబాల ఆర్థిక స్వావలంబన వ్యవసాయం మరియు చిన్న వ్యాపారాలకు అవసరమైన పరికరాల పంపిణీ అటవీ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ సమన్వయం అటవీ శాఖ ప్రయత్నాల ఫలితంగా గ్రామీణ కుటుంబాల స్థిరమైన అభివృద్ధి ఈ సందర్భంగా అటవీ సంరక్షణ కమిటీ సభ్యులు అటవీ శాఖ మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ఓబి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ యఫ్ఆర్ఓ వెంకటలక్ష్మి ఎఫ్ఎస్ ఓఎస్ఓఎస్ సురేష్ పకీరయ్య యఫ్బిఓఎస్ రాజేందర్ విజయ్ లలిత లింగేష్ రమేష్ మరియు సత్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## దేశ విదేశాలలో ఖ్యాతిగాంచిన మన తెలంగాణ బతుకమ్మ

బతుకమ్మకు వన్నె తెచ్చిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందిబిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోరీపురం అరుణ ఉపేందర్ రెడ్డి

సెప్టెంబర్29మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రాంనగర్ లో బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు మరియు అన్ని గ్రామాల మహిళా సోదరీమణులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఒకప్పుడు గ్రామాలకే పరిమితమైన బతుకమ్మ నేడు ఖండాంతరాలు దాటి పోయిందని అన్నారు,దాదాపు అన్ని దేశాలల్లో బతుకమ్మ ఫెస్టివల్ జరుపుకుంటున్నారు,అది కేసీఆర్ వల్లనే బతుకమ్మ కి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు,పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది అని అన్నారు,





## దుర్గమాత ఆలయంలో ప్రత్యేక కార్యక్రమంజరిగింది

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// అంతర్గామ మండల గ్రామం ఎత్తుగడ్డ వద్ద. శ్రీదుర్గమాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకే బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కార్మిక నేత కౌశిక హరి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఆయన ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అంతేకాకుండా, ఆలయంలో జరిగిన హోమంలో కూడా ఆయన పాలుపంచుకున్నారు.కౌశిక హరి పాటు, మధు, రఘు, శీను, సాయి, దత్తు, నాని, గిరికుమార్, సంతోష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// ఈరోజు అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో భవాని యూత్ ఆహ్వానం మేరకు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని దుర్గ మాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కార్మిక నేత కౌశిక హరి ఆ దుర్గామాత అనుగ్రహం గ్రామంపై, నియోజకవర్గ ప్రజలపై ఎల్లపుడు ఉండాలని కోరుకుంటూ తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి వారితో పాటు ఈ కార్యక్రమంలో ఎలుకపల్లి శ్రీనివాస్, ఆరుముల్ల కుమార్, ప్రసాద్, గుమ్మాల కిరణ్,హరీష్,వెంకటేశ్, గుడివాడ సాయికిరణ్,అభిషేక్, ఆంజనేయులు,తోకల రాజేష్,ఆలకుంట మల్లేష్,ఆలకుంట పరశురాం తదితరులు పాల్గొన్నారు

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సామ నరేందర్ రెడ్డి



సెప్టెంబర్29మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో మనకి దర్శనం ఇస్తున్న దుర్గమ్మ తల్లి కరుణ కటాక్షం పల్లెర్ల గ్రామ ప్రజలపై ఉండాలని గ్రామ ప్రజలందరూ ఆయూ ఆరోగ్యాలతో క్షేమంగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో దుర్గామాత పూజారి,సింహచార్యులు,బిఆర్ఎస్ నాయకులు మేడి రవి, భవాని మాల ధారణ స్వాములు యాట మల్లేష్, జెన్నపాల నరేష్,దండు శశి, బోలుగుల రాకేష్,మంగ క్రాంతి,వంగపల్లి అరుణ్,మంగ సుశాంత్,మేడి రీతేష్,బన్నీ, దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# దారి మైసమ్మ గుడి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు ఎమ్మెల్యే



మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని// రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బసంత్‌నగర్ ఫ్లైఓవర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న దారి మైసమ్మ గుడి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారుస్థానిక ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రమైన ఈ ఆలయం చుట్టుపక్కల సౌకర్యాలను విస్తృతంగా అభివృద్ధి చేసి, భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కోరారుప్రజల అభ్యర్థన మేరకు మైసమ్మ గుడి అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకున్నామని, భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత ఆకర్షణీయమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు... వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి. గట్టు రమేష్. ముస్తఫా. ముక్కెర శ్రీనివాస్. కాంతాల శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్టు.తదితరులు ఉన్నారు

# ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డికి భగవద్గీత

## అందించిన ఎస్సీ మోర్చా అధికారం ప్రతినిధి




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 29 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి ఎస్సై శ్రీకృష్ణ సాగర్ రెడ్డి కి దసరా శు భాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బరిగల భూమయ్య .. ఈ సందర్భంగా ఆయనకు భగవద్గీతను బహుకరించి మండల గ్రామ ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ దసరా పండగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు ప్రతిరోజు భగవద్గీత పఠనం ద్వార మానసిక ప్రశాంతత తో పాటు మానవులు సన్మార్గంలో నడిచే విధంగా ఉపయోగపడుతుంది ఆలోచనలు మార్చుకొని కొత్తకోణములో చూడడానికి భగవద్గీత ఉపకరిస్తుంది అని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంల బైరం నారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు మాజ ఏలేటి లింగారెడ్డి,మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

# తాడిపర్తి కోలాట బృందానికి ఘనంగా సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:శ్రీ శ్రీ కళావేదిక బిర్లా ఆడిటోరియం హైదరాబాదులో నిర్వహించిన సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని తాడి పర్తి గ్రామానికి చెందిన మద్దెల శశికళ కోలాట బృందం వారు చేసినటువంటి కోలాట ప్రదర్శన జానపద గీతాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కోలాటం కళాబృందాన్ని శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు గడ్డం హిస్టరీ భూషణం, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ యువజన విభాగం అధ్యక్షులు గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్, పలువురు శ్రీ శ్రీ కళా వేదిక కార్యవర్గం సభ్యులందరూ కోలాట కళాబృందాన్ని, శాలువా మెమెంటో గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యం చేయడంలో కళారూపాలు అందులో కోలాటం పాటల ద్వారా జనచైతన్యం చేయవచ్చని పలువురు వక్తలు అన్నారు. కోలాటం బృందం సభ్యులను ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమంలో మద్దెల సత్యనారాయణ శశికళ, కర్ల శ్రీనివాస్ సాహితీ వేత్తలు కవులు రచయితలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

సెప్టెంబర్29మన సాక్షి గొంతుక ఆత్మకూరు(యం)మండలం కొరటికల్ గ్రామ మధిర ఇప్పల్ల లో బిఆరెస్ పార్టీ కార్యకర్త పంజాల యాదయ్య గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆత్మకూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,కూరెళ్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, కొరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ వారి కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్,గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి,కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, వాకిటి సత్తిరెడ్డి,తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య,నాగుల ఏడుకొండల రావు,సోలిపురం కృష్ణారెడ్డి,శ్రీరాముల కృష్ణ హరి,ఎలిమినేటి గోపాల్,జోగు స్వామి,నరకుడు బిందెల అంజయ్య,నాగుల స్వామి, జిల్లపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు,

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:

# డా. భావన ధనలక్ష్మి హరీశ్వర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డా. భావన ధనలక్ష్మి హరీశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఐరా స్కిన్ కేర్ (ఎల్బీనగర్) ఆధ్వర్యంలో దిల్ సుక్ నగర్ ప్రగతి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత డెర్మటాలజీ వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నేడు మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో స్కిన్ పట్ల నిర్లక్షం వద్దని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వైద్యుల సూచనలు తప్పకుండ పాటించి మందులు వాడితే వ్యాధులు నయం అవుతాయని ఆమె చెప్పారు. ఈ శిబిరంలో 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం దుర్గామాత మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గామాత యూత్ సభ్యులు డాక్టర్ దంపతులను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## గోవిందాపురం(ఎల్) గ్రామం మాదినేని రాధాకృష్ణ

# మృతదేహానికి ఘన నివాళి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్‌బోనకల్ మండల కేంద్రంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన మాదినేని రాధాకృష్ణ శనివారం రోజున మృతి చెందారు.మాదినేని రాధాకృష్ణ మృతదేహాన్ని సోమవారం నా సొంత గ్రామమైన గోవిందాపురం ఎల్ గ్రామానికి మృతదేహాన్ని తీసుకుని రావడం జరిగింది.సంఘటన విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు మాదినేని రాధాకృష్ణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భౌతిక దేహానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.మాదినేని రాధాకృష్ణ హైదరాబాద్ నాంపల్లి కోర్టులో సివిల్ జడ్జ్ గా విధులను నిర్వహిస్తున్నారని వారి కుమారుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు స్వామి దాసు బాలకృష్ణ పుల్లయ్య మనోజ్ కుమార్ మస్తాన్ సుందర్ రావు నరసింహారావు వీరయ్య వెంకటేశ్వర్లు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# దశదినకర్మకు హాజరైన మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్‌బోనకల్లు మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు వేమూరి ప్రసాద్ తండ్రి నారాయణ పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరరావు తెలంగాణ రజక సేవా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన బతుకమ్మ పండుగ సంబరాలు...

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 29 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలంలో సోమవారం బతుకమ్మ పండగ వేడుకలను బాబు జగ్జీవన్ రామ్ సంఘం గొల్లపెల్లి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శాంతియుత వాతావరణం లో నిర్వహించారు.బతుకమ్మ తెలంగాణకు చెందిన అతి ముఖ్యమైన పండుగ,అక్క,చెల్లెలు ఆరాధించే పండుగ.తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి,చివరి రోజున వాటిని నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ స్త్రీలు, ప్రకృతి అందాలను, స్త్రీ శక్తిని, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఈ పండుగను మండలంలోని ప్రజలు కన్నుల పండుగగా నిర్వహించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MANA SAKSHI GONTHUKA TELUGU PAPER

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలాల వారీగా విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440

## గొల్లపెల్లి మండల ప్రజలకు బతుకమ్మ

### విజయదశమి శుభాకాంక్షలు




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 29 న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్) మండల గ్రామాల ప్రజలులకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పండగను శాంతి యుతంగా జరుపుకోవాలని గొల్లపెల్లి ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. బతుకమ్మ మూడు రోజులు జరుపుకునే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలని బతుకమ్మలు ఆడే చోట యువకులు ఎలాంటి వికృత చేష్టలకు పాల్పదకూడదని శాంతి భద్రతలకు ఆటంకం కలిగించరాదని ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



## పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ బతుకమ్మ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పూలను దైవంగా భావించే ప్రకృతి పండుగ మన బతుకమ్మ అని,ఆ తల్లి అందరినీ చల్లగా చూడాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి శ్రీమతి నీలిమ అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోకల జమున,మాజీ కౌన్సిలర్స్ బండ పద్మ,డాక్టర్ సుధా,వాంకుడోత్ అనిత , పెర్నే స్వరూప,గుర్రం భూలక్ష్మి ,జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి,వడ్లకొండ మాజీ సర్పంచ్ బొల్లం శారద,పెంబర్తి మాజీ ఉపసర్పంచ్ చిన్నబోయిన రేఖ, మరియు పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఆడపడుచులు అందరికి సద్దుల బతుకమ్మ,ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికల్లో గెలుపు మాదే

### బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలంలో జరగనున్న ఎంపిటిసి ,జెడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరేస్తామని బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ పటిష్టంగా ఉందని, నాయకులను ,కార్యకర్తలను కలుపుకొని, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాలకు పాటిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఎన్నికలు ఏదైనా గెలుపు మాత్రం బిఆర్ఎస్ పార్టీదే అని దిమా వ్యక్తం చేశారు.



పట్టణంలోని స్థానిక అమ్మ బావి ప్రాంతంలో గల ఉప్పలమ్మ సహిత శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజున శ్రీమహా సరస్వతి దేవి గా ఉప్పలమ్మ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:**



## దుర్గామాత ఆలయంలో మహా అన్న ప్రసాద వితరణ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలో పెంబర్తి గ్రామంలో కొలువై ఉన్న దుర్గామాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్న ప్రసాద వితరణ దాతలు ఆవుల రాజిరెడ్డి శోభారాణి దంపతులు,వారి కుమారుడు కోడలు ఆవుల ప్రదీప్ రెడ్డి-శివరంజని,కుమారుడు ఆవుల ప్రశాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో వెయ్యి మందికి మహా అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా దాతలను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మహెూత్తర కార్యక్రమానికి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల ప్రశాంత్ రెడ్డి టీం సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లిలో సద్దుల బతుకమ్మ ఆడిన ఆడపడుచులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్, గీతా మందిర్ లలో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ లు హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకుంటున్నారు. తీరొక్క పూలతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు.బతుకమ్మ వేడుకలతో పట్టణంలోని 15 వార్డులలోని పరిసరాలు వెలుగులీనుతున్నాయి. మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవు అని పేర్కొన్నారు. కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని చెప్పారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు లక్ష్మమ్మ రాంరెడ్డి, వాణి ప్రకాష్ ఉన్నారు.



## దుర్గ మాత చల్లని చూపు అందరి మీద ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. దుర్గ మాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు.శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా హిందు వాహిని యూత్ అసోసియేషన్ బచ్చన్నపేట వారు నిర్వహించిన అమ్మవారి మండపం వద్ద సహకరించిన దాత కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ ని హిందూ వాహిని కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రత్యేక మొక్కలు చెల్లించారు.



## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఆతిథ్యం ఇచ్చిన టీపీసీసీ ఎన్నారై కన్వీనర్ ఎల్లమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 29 //మన సాక్షి గొంతుక// అమెరికాలోని నార్త్ కరోలినా లోని చార్లేట్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి టిపీసీసీ ఎన్నారై కన్వీనర్ నరేందర్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు వారి నివాసానికి విచ్చేసి వారు ఏర్పాటు చేసిన లంచ్ టైం గెట్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొని స్తానిక ఎన్నారై లతో అబిప్రాయాలను పంచుకున్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని శేరిగూడ సి కె కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , యువ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) పాల్గొని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తు వెంకట రమణారెడ్డి, ఆకుల యాదగిరి, రమేష్ గౌడ్, దండెం రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# చేగుంటలో హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 29 మెదక్ జిల్లా చేగుంట : మండల కేంద్రమైన చేగుం టలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు రూపం అంటూ ఈరోజు అటుకుల బతకమ్మ సంబరాలు చేసారు. సోమవారం రోజున బతకమ్మలను పేర్చి వాటి ముందు నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలపి నైవేద్యంగా బతకమ్మకు సమ ర్పించి అందరికి శాంతి అభివృద్ధి ప్రసాదించా లని వేడు కుంటూ బతకమ్మ అటలు పాటలు పాడారు. అనంతరం చేగుంట ఊర చెరువు దగ్గరలో ఉన్న ఎన్ హెచ్ 44 రహదారి పైన ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి,ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి, పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ కంట్రోల్ చేశారు

# చిన్నారులకు బుక్స్ పెన్నుల పంపిణీ



మనసాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: పాల్వాయి గ్రామంలో దుర్గామాత ఆలయం దగ్గరలో ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అవతారం సందర్భంగా పలువురు దాతల సహాయం చేత పెన్నులు , పుస్తకాలను సరస్వతి దేవి దగ్గర ఉంచి పూజను నిర్వహించీ చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం అక్కడికి వచ్చినటువంటి భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి తదానంతరం బతుకమ్మలు ఆవరణంలో పెట్టి ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జూపెడ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 29 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండలంలోని జూపేడ గ్రామంలో తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను



మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు రంగు రంగుల పూలతో సద్దుల బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామ చౌరస్తాలో చేరి జాజిరీతో పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలతో వేడుకలను కట్టిపడేశారు. రాష్ట్ర సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో చిన్నా %–% పెద్దా తేడా లేకుండా మహిళలు, బాలికలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి హాజరై బతుకమ్మను పేర్చిన మహిళలను అభినందించారు. బతుకమ్మ పూల వనమాలల అందాన్ని కీర్తిస్తూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని గుర్తు చేస్తూ ప్రసంగించారు. గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ప్రాశస్త్యంగా మార్చారు.సద్దుల బతుకమ్మ సందర్భంలో మహిళలు ఇంటి వద్ద ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి పరస్పరం పంచుకోవడం, పూలను %ఎ%సమర్పించి ఆరోగ్య సుఖసమృద్ధుల కోసం ప్రార్థనలు చేయడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ ముగింపు సందర్భంగా బతుకమ్మలను సమీప చెరువులో నిమజ్జనం చేసి సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమం విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో వనవాసం జ్యోతి తిప్పారెడ్డి స్వాతి ఇందుర్తి వెంకటలక్ష్మి బుల్లి కొండ రేణుక సునీత ఝాన్సీ మంగతాయమ్మ మాధవి చంద్రకళ ఇదబోయిన ఆదిమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గుండ్లగడ్డ కిష్టబావి

# బతుకమ్మ సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణంలోని గుండ్లగడ్డ కిష్ట భావి 28 వార్డ్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.వార్డ్ మహిళలు పిల్లలు పెద్దలు ప్రతి ఇంటింటి నుంచి తీతొక్క పూలతో బతుకమ్మను తీసుకొని ఆలయం వద్దకు వేచేసి ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ ఆడపడుచుల ఆటపాటల కోలాటాలతో సంబరాలతో చేతుల చప్పట్లతో టపాకాయలతో సంబరాలు అంబరాన్ని అంటాయి.రంగురంగులతో తీరోక్క పువ్వులతో బతుకమ్మను సాగనంపుతూ పిల్లలు డాన్సులతో ఆనంద పారవశ్యం లో మునిగిపోయారు.



# సీఎం సహాయనిధి పేదలకు వరం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని, దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి అన్నారు. సోమవారం మంచాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు12 లక్షల95వేల500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఎడ్మా నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్ యాదవ్, పెర్క మూర్తి, మోహన్ నాయక్, రాందాస్ నాయక్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, పాండాల యాదయ్య గౌడ్, చేతాళ్ళ సతీష్, యశమోని శేఖర్, మంతని శివ యాదవ్, పాండాల శ్రీనివాస్, మొగిలి మహేష్, మంతని పరమేష్, కొర్ర రాజ్ కుమార్, శ్రీను నాయక్, లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయంలో ఘనంగా సద్దుల

# బతుకమ్మ సంబరాలు



మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా, రామకృష్ణపూర్ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ మహిళలు, యువతులు పూలను పేర్చి ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజిస్తూ సత్తుపిండి వంటి పిండివంటలు నైవేద్యంగా సమర్పిస్తూ ఈ పండుగ తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు వర్షాలు తగ్గి శీతకాలం మొదలు అయ్యే సమయంలో ఈ పండుగ వస్తుంది బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత: బతుకమ్మ పండుగ ప్రకృతిని పూజించే ఒక ప్రత్యేకమైన పండుగ తెలంగాణలోని పువ్వులను ముఖ్యంగా గునూక పూలు, తంగేడు పూలను బతుకమ్మ రూపంలో పేర్చి పూజిస్తారు





# పక్రుతిని ఆరాధించే పండగ సద్దుల బతుకమ్మ


సెప్టెంబర్29మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)పల్లెర్ల గ్రామంలో తండ మంజుల నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్బంగా తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ పక్రుతిని ఆరాధిస్తూ పూలను దైవంగా పూజించే గొప్ప పండగ బతుకమ్మ అని ప్రపంచ వ్యాప్తంగా పూలతో దేవుళ్ళను పూజిస్తారు కానీ పూలనే దైవంగా పూజించే గొప్ప సంస్కృతి సంప్రదాయం మనదని మనందరికీ బతుకునిస్తున్న పక్రుతికి కృతజ్ఞతలు తెలియజేసే అర్థం బతుకమ్మలో ఉందని తీరొక్క పూలతో రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో పూలను పూజించే సంస్కృతి సంప్రదాయం మన స్వంతమని అన్నారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,అఖిల అఖిలపక్షా నాయకులు యువత పాల్గొన్నారు,




## నూతన వధూవరులను ఆశీర్వదించిన బెల్లం శ్రీనివాస్

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 29 //మన సాక్షి గొంతుక//మండల పరిధిలోని జింకలగూడెం గ్రామానికి చెందిన గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమాం తమ్ముడు అయినా సయ్యద్ సైదా కుమారుడు హాపీజ్ సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ రిసెప్షన్ కు వెళ్లి నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ గ్రేటర్ ఇన్ఫ్రా చైర్మన్ సయ్యద్ ఇమామ్ మండల కాంగ్రెస్ షేక్ కరీం నాయకులు పోట్ల కిరణ్ ఎస్కె సైదా కొంపెల్లి జగన్నాథం షేక్ నజీర్ మాజీ సర్పంచ్ లింగన్న బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్నేషనల్ సడన్ బ్లాక్ బెల్ట్ ఉత్తీర్ణత సాధించిన కొయ్యడ రవి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లాకు చెందిన కొయ్యడ రవి గోవాలో జరిగిన అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ డిప్లమా పొందిన జపాన్ కరాటే అసోసియేషన్ మాన్సూన్ క్యాంప్ గోవా విజయవంతంగా ముగిసింది.గోవా లో సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు జరిగిన జపాన్ కరాటే అసోసియేషన్ మాన్సూన్ ట్రైనింగ్ క్యాంప్ లో జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించబడినవి.ఈ పరీక్షల్లో కొయ్యడ రవి ఇంటర్నేషనల్ సడన్ బ్లాక్ బెల్ట్ లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మనీ కుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ టీం సభ్యులు అభినందించారు.ఈ సందర్భంగా వరల్డ్ చీఫ్ ఎగ్జామినర్ ఇన్స్ట్రక్టర్ శిహాన్, ఔషి, వైస్ ఇన్స్ట్రక్టర్ ఓరుగ,ఇండియన్ చీఫ్ శిగాన్ ఆనంద్ రత్న,అలాగే తెలంగాణ ఏపీ సీఎం చీఫ్ రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో డాన్ గ్రేడింగ్ సర్టిఫికేట్ అందజేయబడింది.మాస్టర్ రవి శిష్యులు జపాన్ మాస్టర్స్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు శిక్షణ పొందినారు. ఈ విజయాన్ని తోటి మాస్టర్స్ మరియు జనగామ జిల్లా ప్రజలు హర్షిస్తూ అభినందనలు తెలిపారు.

# వినోద్ కు ఘన నివాళులర్పించిన టిడిపి నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన మరీదు వినోద్ మహారాష్ట్ర లోని షిరిడిలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలో పీజీ పిడియాట్రిక్ చేస్తూ బలవన్ మరణానికి గురి అయిన డాక్టర్ మరీదు వినోద్ కుమార్ పార్థివ దేహాన్ని సోమవారం మధ్యాహ్నం రాయనపేట లోని బంధువుల నివాసానికి తీసుక రావటం జరిగినది.వినోద్ కుమార్ భౌతిక కాయాన్ని దర్శించి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి కన్నీరు మున్నీరుగా విలపించుచున్న కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియ జేసిన ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,బోనకల్ మండల టీడీపీ అధ్యక్షులు రావూట్ల సత్యనారాయణ,ఖమ్మం జిల్లా టీడీపీ యువత కార్యదర్శి మైనేని రవికుమార్,టీడీపీ సీనియర్ టీడీపీ నాయకులు భాగం రమేష్,పారా వెంకటేశ్వరరావు,మరీదు బరకయ్య ఎమ్ నరేంద్ర తదితరులు.అత్యధిక సంఖ్యలో వచ్చిన ప్రజానీకం వినోద్ భోతికాకయాన్ని దర్శించుకొని శోక తప్తులైనారు.తల్లి తండ్రులు కిషోర్ కోటీశ్వరి చాలా కష్టపడి చదివించి తమ కుమారుడి వినోద్ ను డాక్టర్ చేసారని అందరూ అనుకోవటం జరిగినది.వినోద్ మరణం కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.

# తెలంగాణలో సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//రామగుండ పరిశ్రమ ప్రాంతం సింగరేణి ఏరియా అతిపెద్ద పెద్ద బతుకమ్మ రోజు గోదావరిఖని ప్రాంతం బతుకమ్మ సంబరాలు రామగుండం బతుకమ్మ సంబరాలు ఫర్టిలైజర్ సిటీ, ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ , ఐ. బి.కాలనీ,గౌతమ్ నగర్, శాంతినగర్, లక్ష్మీపురం, ఎలకలపల్లి గేటు ఎల్కలపల్లి ,ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ 8ఇంక్లైన్ కాలనీ, కాజిపల్లి, అంతర్గాం పాలకుర్తి గంగానగర్ రమేష్ నగర్ తిలక్ నగర్ మార్కండేయ కాలనీ, 60 డివిజన్లో ప్రజలు, పరిశ్రమ ప్రాంతం పెద్ద బతుకమ్మ రోజు అన్ని కాలనీల తెలంగాణ అస్తిత్వానికి సాంస్కృతిక జీవనానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు నింపే వేడుక తెలంగాణ ఆడపడుచులందరూ పూలను పూజించే పండుగ చాలా సంబరంగా అన్ని కూడాలలో కాంతి వెలుగుల మధ్య చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడపడుచులు చిన్నలు పెద్దలు అందరూ చాలా వైభవంగా జరుపుకుంటున్నారు

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో,బంగారు బతుకమ్మ ఉయ్యాలో,అంటూ గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రంగురంగుల పూలను తీసుకువచ్చి పెద్ద సైజుల్లో ఆకట్టుకునే విధంగా బతుకమ్మలను తయారు చేశారు. గునుగు, తంగేడి, బంతి, చామంతి పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. చిన్న పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు.సాయంత్రం గ్రామపంచాయతీ దగ్గర బతుకమ్మలను పెట్టి మహిళలు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడారు. బతుకమ్మలకు పూజలు నిర్వహించి, అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# ఇస్లావత్ తండా,ఎంపీటీసీ రేసులో ఇస్లావత్ రవి



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 29 //మన సాక్షి గొంతుక// తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావ తండా ఎంపీటీసీ రిజర్వేషన్ కావడంతో ఇస్లావత్ తండా కు చెందిన ఇస్లావత్ రవి తన సొంత తండా ప్రజలందరికీ ప్రజాసేవ కార్యక్రమంలో గ్రామ సమస్యలపై అనునిత్యం ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ అధికార ప్రభుత్వానికి తన వంతుగా కార్యకర్తల బాధ్యతగా చేపట్టి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా రాజకీయ ప్రస్థానంలో కొనసాగుతూ సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామంలో ఉన్న కుటుంబాలకు మనోధర్యం కల్పిస్తూ ముందుకు కొనసాగుతున్న తను ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు పాలేరు నియోజకవర్గం లో తను శక్తి వంచన లేకుండా కృషి చేశానని మంత్రి పొంగులేటి విజయానికి మరియు ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి విజయానికి ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తూ వారి గెలుపు కోసం హర్నిశలు మంత్రి పొంగులేటి ప్రధాన అనుచరుడిగా రాబోయే ఎంపీటీసీ ఎన్నికల్లో ఇస్లావత్ తండా నుండి ఎన్నికల్లో ప్రజల మద్దతు భారీగా ఉందని గ్రామ ప్రజల మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో నాకు ఎంపీటీసీ అభ్యర్థిగా ఇస్లావత్ రవి అను నన్ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను



# బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో జనగామ జిల్లా ప్రజలతో కలిసి రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి బతుకమ్మ ఆడారు.అనంతరం వారు మాట్లాడుతూ జనగామ జిల్లా ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపారు.సోదరీమణులతో కలిసి బతుకమ్మ పండుగను ఆడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ ఆడపడుచులందరూ బతుకమ్మ,దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం మహిళలను గౌరవిస్తూ బతుకమ్మ పండగను గిన్నిస్ బుక్ లో నమోదు అయ్యేవిధంగా ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి తెలంగాణ ఆడబిడ్డల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# దుర్గ మాత చల్లని చూపు అందరి మీద ఉండాలి





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం దుర్గ మాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని సామాజికవేత్త, యువ నాయకులు జిల్లా సందీప్ అన్నారు.శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా హిందు వాహిని యూత్ అసోసియేషన్, ఈగల్ బాయ్స్, పెద్దమ్మ గడ్డ కురుమ సంఘం బచ్చన్నపేట వారు నిర్వహించిన అమ్మవారి మండపల వద్ద సహకరించిన దాత యువ నాయకులు జిల్లా సందీప్ ని పలు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రత్యేక మొక్కలు చెల్లించారు. యువతకు ఎప్పుడు సహకారం ఉంటుందని తెలియజేశారు.